క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి పూజలు

శ్రీశైలంటెంపుల్ : లోకకల్యాణం కోసం శ్రీశైలదేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేషపూజలను దేవస్థానం ఈఓ , అర్చకులు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాధి, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

క్రీడాకారుడికి సన్మానం



చిన్నాకు మెమొంటోను అందజేస్తున్న జెడ్పీటీసీ

పగిడ్యాల: కబడ్డీ జాతీయ క్రీడాపోటీలకు ఎన్నికైన పదో తరగతి విద్యార్థి పి. చిన్నాను జెడ్పీటీసీ పుల్యాల దివ్య ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ అనంతరం కబడ్డీ క్రీడాకారుడికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, ఈఓఆర్డీ నాగేంద్రయ్య, ఎంఈఓలు సుభాన్, మురళీమోహన్‌రెడ్డి, హెచ్‌ఎం మధుసూదన్‌రావు, పీడీ కృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

నందికొట్కూరు రూరల్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని కోనేటమ్మపల్లె, కోళ్లబావాపురం గ్రామంలో గురువారం అధికారులు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సభలను నిర్వహించారు. ఈవోఆర్డీ సంజన్న మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయడంతో పాటు అర్హులకు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీబీఎస్‌వై కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ఏవో షేక్షావలి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాధురి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో పత్తి కొనుగోలు కేంద్రాలు

వెలుగోడు: రైతుల సౌలభ్యం కోసం నంద్యాల పట్టణంలో మురారి పవన్, మారం లక్ష్మీనారాయణ కాటన్ ఇండస్ట్రీస్, ఏఎన్‌సీ అగ్రిమిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఏఓ పవన్ కుమార్ గురువారం తెలిపారు. మండలంలోని పత్తి సాగుచేసిన రైతులకు ప్రస్తుతం మార్కెట్లో పత్తి ధర కనీసం రూ.6,650 (పొట్టి పింజ రకం), రూ.7,020 (పొడవు పింజ రకం) కంటే తక్కువ ఉన్నందున కాటన్ కార్పొరేషన్ వారు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని చెప్పారు. రైతులు పత్తిని ఈ కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని సూచించారు. రైతులు ముందస్తుగా సంబంధిత రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

క్రికెట్ పోటీలను విజయవంతం చేయండి



కిట్లను పంపిణీ చేస్తున్న శిల్పా కార్తీక్‌రెడ్డి

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్న శ్రీశైలం నియోజకవర్గం స్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం క్రికెట్ పోటీలకు సంబంధించిన లోగో, బ్రోచర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కేవలం శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన 18 సంవత్సరాలుపైబడిన వారు మాత్రమే ఈ పోటీలకు అర్హులన్నారు. వచ్చే ఏడాది జనవరి 6న క్రికెట్‌పోటీలు ప్రారంభిస్తామన్నారు. విజేతలకు వరుసగా రూ.లక్ష, రూ.50వేలు, రూ.20 వేలు, రూ.10 వేల చొప్పున బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుల్తాన్, విజయచౌదరి పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి

ఆత్మకూరు: రైతులు పంట సాగులో మెలకువలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని ఏడీఏ ఆంజనేయులు అన్నారు. పట్టణ శివారులో గురువారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ విష్ణువర్ధన్‌రెడ్డి, అష్రఫ్‌అలీ పాల్గొన్నారు.

మాస్కుల పంపిణీ

శ్రీశైలంటెంపుల్: కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో మాస్కులు ధరించడం తప్పనిసరి అని శ్రీశైల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు షహనాజ్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ సోహెల్ తెలిపారు. ఇందులో భాగంగా శ్రీశైలదేవస్థానం పరిధిలో, సున్నిపెంట ఆసుపత్రిలో మాస్కులను పంపిణీ చేశారు.

చాబోలు వాసులను ఆదుకోవాలి

జూపాడుబంగ్లా: పోతిరెడ్డిపాడు విస్తరణ పనుల్లో జరుగుతున్న బ్లాస్టింగ్ పనుల వల్ల ఇళ్లు దెబ్బతిన్న చాబోలు గ్రామస్తులను ఆదుకోవాలని సీపీఎం నాయకుడు నాగేశ్వరరావు కోరారు. గురువారం గ్రామస్తులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. రాము, ఏసన్న, నాగన్న, వెంకటరమణ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

- సీఎం మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలి
- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ఆత్మకూరు: రాష్ట్రం అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని రాష్ట్ర ఎథిక్స్ కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. పట్టణంలోని నంద్యాల టర్నింగ్ వైఎస్సార్ విగ్రహానికి శిల్పా కార్తీక్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

రక్తదాన శిబిరం..

పట్టణంలోని జోహా వైద్యశాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎమ్మెల్యే శిల్పా ప్రారంభించారు.

విద్యార్థుల ఉన్నత చదువుతో కుటుంబానికి ఆర్థికాభివృద్ధి

నేడు వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రేపు కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పడుతారని ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

పాస్టర్లకు దుస్తుల పంపిణీ

పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో 670 మంది పాస్టర్లకు ఎమ్మెల్యే శిల్పా నూతన దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి, కో ఆప్షన్‌సభ్యులు రషీద్, పువ్వాడ భాస్కర్, విజయచౌదరి, అంజాద్‌అలీ, దరగమ్మ, బాలస్వామియాదవ్, వెంకటస్వామిగౌడ్, రాజగోపాల్ , శివపురం మగ్బుల్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వేడుకలు

పట్టణంలోని వృద్ధాశ్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, కో ఆప్షన్ సభ్యులు రషీద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు తిమోతి, ప్రకాష్‌రావు, ఇనాయతుల్లా, పైల్మాన్, సుధాకర్‌రెడ్డి, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని ఎస్వీ ఫంక్షన్‌హాల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు కుందూరు శివారెడ్డి, బీఆర్‌సీ రెడ్డి, నంద్యాల టర్నింగ్‌లోని రైతు సేవా సంఘం కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మొమిన్‌మునీర్ బాషా, రైతు భరోసా చైర్మన్ బైరాపురం మహబూబ్ బాష ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

వెలుగోడులో..

వెలుగోడు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జయపాల్, జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సులేమాన్, నాయకులు ఇలియాస్ ఖాన్, జనాభారెడ్డి, అంకిరెడ్డి, షంషీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



వెలుగోడులో సర్పంచ్ జయపాల్‌కు కేక్ తినిపిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి



వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న శిల్పా కార్తీక్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు



వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



జైకిసాన్ పార్కులో రక్తదానం చేస్తున్న యువకులు



మిడుతూరులో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్



కొత్తపల్లిలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సంక్షేమ ప్రదాత జగనన్న

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- ఘనంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- వైఎస్సార్‌సీపీ నాయకుల సేవా కార్యక్రమాలు
- రక్తదానం చేసిన యువకులు, నాయకులు, కార్యకర్తలు



పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: సంక్షేమ ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. జగనన్న జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఎమ్మెల్యే స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. సంతగేట్‌లోని ఎంపీయూపీ స్కూల్‌లో విద్యార్థులు ప్లకార్డ్స్‌తో జగన్ మామయ్యకు పుట్టిన రోజు శుభాకంక్షలు తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డితో కలిసి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అలాగే పాములపాడు మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబ్‌లు అందజేశారు. ఆయా పాఠశాలలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, తహసీల్దార్లు రాజశేఖర్‌బాబు, తర్నరాధిక, ఎంపీడీఓలు ఎంఈఓలు ఫైజున్నీసాబేగం, బాలాజీ, శోభారాణి, గోపికృష్ణ, సర్పంచులు రామస్వామి, మౌలాలి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బషీర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్, ధర్మారెడ్డి, నాయకులు చక్రి, శ్రీవాసులు, షేక్షావలి, సిద్ధారెడ్డి, బాలస్వామి, భాస్కరరెడ్డి, వనజ, రాజన్న, ముర్తుజా, బాలీశ్వరరెడ్డి, రాములమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

గడప వద్దకే సంక్షేమ పథకాలు

ప్రజా సంక్షేమ పథకాలను గడప వద్దకు చేర్చి చరిత్రలో నిలిచారని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, ఆయా వార్డులో సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కేక్ కట్ చేశారు. సీఎం చిత్ర పటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఆయనే మళ్లీ సీఎం కావాలంటూ, ఆయురారోగ్యాలు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థనలు చేశారు. జైకిసాన్ పార్కులో యువత, విద్యార్థులు, సోషల్ మీడియా, వైఎస్సార్, సీఎం వైఎస్ జగనన్న అభిమానులు, రక్తదానం చేశారు. మున్సిపల్ కార్మికులకు అన్నదానం చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు కౌన్సిలరులాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పార్టీ మండల అధ్యక్షులు, బిజినవేముల సర్పంచు రవియాదవ్, లాలు ప్రసాద్, చాంద్‌బాషా, నాయబ్, రవూఫ్, హమీద్‌మియ్యా, కో ఆప్షన్ సభ్యులు గఫార్, మెప్మా సీఎంఎం శాంతకుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు ఉస్మాన్, అబుబక్కర్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, స్థానిక నాయకులు జబ్బార్, శివప్రసాద్, ఆర్ట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహిచారు. మండలంలోని కోనేటమ్మ పల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్‌ను కట్ చేసి చిన్నారులకు పంచారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య

మిడుతూరు: రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. స్థానిక ఆదర్శపాఠశాలలో సీఎం జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. జగన్ మావయ్య హ్యాపీ బర్త్‌డే అంటూ విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీఎన్‌ఎస్‌రెడ్డి, ఎంఈఓ రామిరెడ్డి, ఎంఈఓ -2 శ్రీనాథ్, ప్రిన్సిపల్ సలీంబాషా, నాయకులు వంగాల సిద్ధారెడ్డి, సల్కోటి గోవర్ధన్‌రెడ్డి, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు ధర్మారెడ్డి, జాకీర్ హుసేన్ పాల్గొన్నారు.

సహకార సొసైటీ ఆధ్వర్యంలో..

మిడుతూరులో సహకార సొసైటీలో ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి , మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణా రెడ్డి అధ్వర్యంలో కేక్ కట్‌చేసి గురువారం జగనన్న జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సామాజిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక ఆదర్శ పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీ (మెయిన్ పాఠశాల, ఎంపీపీ పాఠశాల (బీసీ కాలనీలో) విద్యార్థులందరికీ బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం సాయితిమ్మయ్య, ఎంఈఓలు రామిరెడ్డి, శ్రీనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, ఎంపీటీసీ హరిసర్వోత్తమరెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ మౌలా, డాక్టర్ తిరుపతి, నాయకులు నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్భాటంగా సీఎం జన్మదిన వేడుకలు

పగిడ్యాల: జెడ్పీటీసీ పుల్యాల దివ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, పాత ముచ్చుమర్రిలో ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, పడమర ప్రాతకోటలో వైస్ ఎంపీపీ బోరెల్లి శ్యామలమ్మ, కో ఆప్షన్ సభ్యులు అస్లాంబాషా ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పెరుమాళ్ల శేషన్న, కాటం రాధమ్మ, పెద్ద ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భూషిరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, జి. స్వాములు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి..అభివృద్ధి ప్రదాత జగనన్న

కొత్తపల్లి: రాష్ట్రంలో సంక్షేమానికి సారథి...అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత, సర్పంచు చందమాల శోభలతలు అన్నారు. గురువారం మండలంలోని దుద్యాల గ్రామంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం జగనన్న పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమిజాబీ, వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్‌బాబు, శ్రీనివాసులు యాదవ్, నాగ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదవారిని లక్షాధికారులు చేయాలన్నదే ధ్యేయం

జూపాడుబంగ్లా: సంక్షేమ పథకాల ద్వారా పేదవారిని లక్షాధికారులుగా చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన జూపాడుబంగ్లా సంతగేటు ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం కేక్‌కట్‌చేసి జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరి కోసిక తిరుమలేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నరేష్‌రెడ్డి, కోఆప్షన్ అల్లావుద్దీన్, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, పల్లెగోపాల్‌రెడ్డి, చెన్నారెడ్డి, దొడ్డా సుధాకర్, గోవిందు, ఆనంద్, గోకారి, డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



జూపాడుబంగ్లాలో కేక్‌కట్‌చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

పేదలకు కార్పొరేట్‌కు దీటుగా విద్య





జూపాడుబంగ్లాలో, పగిడ్యాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జూపాడుబంగ్లా: ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ విద్యను అందించటమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జెడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంఈఓ చిన్నమద్దిలేటి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని జూపాడుబంగ్లా మోడల్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, సర్పంచ్ మొట్టిబాలయ్య, ప్రిన్సిపాల్ రమేష్, పీఎంసీ కమిటీ చైర్మన్ గోవర్ధన్, సొసైటీ డైరెక్టర్ సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు నరేష్ రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: మండలంలోని పగిడ్యాల, పాత ముచ్చుమర్రి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, లక్ష్మాపురం అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ పుల్యాల దివ్య ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేంద్రయ్య, ఎంఈఓ మురళీమోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సర్పంచ్‌లు పెరుమాళ్ల శేషన్న, పెద్ద అంజనేయులు, సుజాత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ శ్రీరాములు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కుసుమలత విద్యార్థులకు జగనన్న ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అలాగే మండలంలోని ఎంపీయూపీ ఉర్దూ దుద్యాల, ఎంపీయూపీ నందికుంట, జెడ్పీహెచ్‌ఎస్ గోకవరం, జెడ్పీహెచ్‌ఎస్ ముసలిమడుగు, కెజీబీవీ కొత్తపల్లి పాఠశాలలో జగనన్న ట్యాబ్‌ల పంపిణీ ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో సర్పంచు చందమాల శోభలత, ఎంపీడీఓ మేరి, డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, ఎంఈఓ–2 ఇనాయతుల్లా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ రమిజాబీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు: వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ లాలం రమేష్ ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సులేమాన్, సర్పంచ్ సర్దార్‌మియా, ఎంపీటీసీ జనాభారెడ్డి, పల్లె వెంకట్రామిరెడ్డి, హెచ్‌ఎం రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





కొత్తపల్లిలో, వేల్పనూరులో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం







శ్రీశైలంలో హోమం నిర్వహిస్తున్న ధర్మకర్తల మండలి చైర్మన్, కొబ్బరికాయలు కొడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, మహానందిలో..

శ్రీశైలం ఆలయంలో ప్రత్యేక పూజలు

శ్రీశైలంటెంపుల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించారు. గురువారం ఉదయం ఆలయంలో ఆర్జిత రుద్రహోమం, స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజాదికాలు స్వయంగా పాల్గొని జరిపించారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఎల్లవేళలా భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్ల ఆశీస్సులు, కృపాకటాక్షాలు లభిస్తుండాలని ఆకాంక్షించారు. ధర్మకర్తల మండలి సభ్యులు ఎం.విజయలక్ష్మి, మేరాజోత్‌హనుమంత్‌నాయక్, గురుమహంత్ ఉమామహేష్, తన్నీరు ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో

శ్రీశైలంలోని పార్టీ కార్యాలయంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఆలయం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. సున్నిపెంటలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు జింకా గుండయ్య యాదవ్, ,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ రజాక్, వైఎస్సార్‌సీపీ నాయకులు టీఎమ్‌డీ రఫీ, ప్రభావతి, కోటమ్మ, విష్ణు, అనీల్‌కుమార్ రెడ్డి, భరత్‌రెడ్డి, ఆసాదిప్రవీణ్‌దివ్యతేజ, బూదాల దానియేలు, గౌస్‌మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో కొబ్బరికాయల సమర్పణ

మహానంది: ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మహానంది , బండిఆత్మకూరు మండలాల్లో వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. మహానందిలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ కెవిఆర్‌మహేశ్వరరెడ్డి , పోలింగ్ బూత్ కమిటీల కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొబ్బరికాయలు సమర్పించి మహానందీశ్వరస్వామికి అభిషేకం, కామేశ్వరీదేవి అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేపట్టారు. అలాగే బండిఆత్మకూరు మండలంలో మండల అధ్యక్షులు సంజీవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దేశవెంకటరామిరెడ్డి , జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ పుల్లారెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ ఆధ్వర్యంలో స్థానిక బండిఆత్మకూరు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు చేశారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమాల్లో మహానంది ఎంపీటీసీ బంగి వెంకటేశ్వర్లు, దేవస్థానం ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున, బండిఆత్మకూరు జెడ్పీటీసీ రామతులసమ్మ, సర్పంచ్ సంధ్య, ఉపసర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ మధురాణి తదితరులు పాల్గొన్నారు.



బండిఆత్మకూరులో వైఎస్సార్ విగ్రహానికి పుష్పాభిషేకం చేస్తున్న నాయకులు

క్రీడలను విజయవంతం చేద్దాం

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ క్రీడాకారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ మేరి పిలుపునిచ్చారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. ఈనెల 26 నుంచి గ్రామస్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు ప్రారంభమవుతాయని తెలపారు. ఈ పోటీలలో క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామవలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

ప్రాకార శిల్పాల డిజిటలైజేషన్

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ శిల్ప ప్రాకారం, ఆలయం చుట్టూ కోటగోడ ప్రాకారంపై ఉన్న శిల్పాల డిజిటలైజేషన్ పనులు ప్రారంభించారు. గురువారం తూర్పు ప్రాకారంపై గల గణపతి, వీరభద్ర శిల్పాలకు ఉదయం ప్రత్యేక పూజాదికాలు జరిపి, ఫొటోగ్రఫీ పనులు ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన 9అండ్9 సాఫ్ట్ ఇన్‌సైట్స్, ప్రైవేట్ లిమిటెడ్ వారు మొదటి దశగా ఫొటోగ్రఫీ నిపుణులతో ఆయా ప్రాకార శిల్పాల ఛాయాచిత్రాలను తీయించి దేవస్థానమునకు ఉచితంగా అందజేస్తున్నారు. దేవదాయశాఖ ధర్మప్రచార పరిషత్ డా.వేదాంతం రాజగోపాల్ చక్రవర్తి మార్గదర్శకత్వంలో పనులను ప్రారంభించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈఓ పెద్దిరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



శిల్పాల డిజిటలైజేషన్ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం